పత్రికా ప్రకటన

తుఫానులో ఒక్క ప్రాణం కూడా పోవడానికి వీల్లేదు
నాణ్యమైన భోజనాన్ని సహాయ శిబిరాల్లో అందించాలి
వీడియో కాన్ఫరెన్సులో సి.ఎం. ఆదేశాలు

విజయనగరం, డిసెంబరు 3; జవాద్ తుఫాను నేపథ్యంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన తుఫాను సహాయ శిబిరాల్లో అత్యంత నాణ్యమైన భోజనం, తాగునీరు, అత్యంత పరిశుభ్రమైన మరగుదొడ్లు తదితర వసతులను కల్పించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి జిల్లా కలెక్టర్‌లను ఆదేశించారు. తుఫాను కారణంగా ఒక్క ప్రాణం కూడా పోవడానికి వీల్లేదని, లోతట్టు ప్రాంతాలు, తీర ప్రాంతాల ప్రజలను అప్రమత్తంచేసి ప్రాణనష్టం జరగకుండా చర్యలు చేపట్టాలన్నారు. జవాద్ తుఫాను నేపథ్యంలో ఉత్తరాంధ్ర, ఉభయ గోదావరి జిల్లాల కలెక్టర్లతో సి.ఎం. వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు.

జిల్లా కలెక్టర్ ఏ.సూర్యకుమారి మాట్లాడుతూ తుఫాను ఎదుర్కొనేందుకు అన్ని విధాలుగా సన్నద్ధంగా వున్నట్టు వివరించారు. పూరిళ్లలోను, పాత భవనాల్లో నివసిస్తున్న 1708 కుటుంబాలను సురక్షిత ప్రాంతాలకు తరలించి, వారికోసం స్కూళ్లు, గ్రామ సచివాలయాల్లో ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేశామన్నారు. భోజనం, మరుగుదొడ్లు తదితర వసతులన్నీ వారికి కల్పిస్తున్నట్టు వివరించారు. జిల్లాలో 54 సహాయ శిబిరాలను ఏర్పాటు చేశామన్నారు. రెండు ఎన్.డి.ఆర్.ఎఫ్., ఒక ఎస్.డి.ఆర్.ఎఫ్. బృందాన్ని సిద్ధంగా వుంచామన్నారు. రెండు కోస్టుగార్డు బృందాలు, రెండు మెరైన్ పోలీసు బృందాలు, 6 అగ్నిమాపక దళ బృందాలు సిద్ధంచేశామన్నారు. తుఫాను సహాయక చర్యలు చేపట్టేందుకు 61 మంది స్విమ్మర్లు, 4 బోట్లను సిద్దం చేశామన్నారు.

విద్యుత్ సరఫరా అంతరాయం వల్ల తాగునీటి సరఫరాకు ఇబ్బందులు ఏర్పడితే ఎదుర్కొనేందుకు 97 తాగునీటి ట్యాంకర్లను సిద్ధంగా వుంచామన్నారు. రోడ్ల పునరుద్దరణ చర్యలు చేపట్టేందుకు 36 జె.సి.బి.లు, 30 పవర్ సాలను సిద్ధం చేశామన్నారు. మరో 60 టిప్పర్లను కూడా సిద్దంగా వుంచినట్లు పేర్కొన్నారు. ప్రత్యామ్నాయ విద్యుత్ సరఫరాకోసం 60 జనరేటర్లు సిద్ధంగా వుంచామని చెప్పారు.

తుఫాను సందర్భంగా సరఫరాకోసం నిత్యావసరాలు కూడా సిద్ధంగా వుంచామన్నారు. 11,773 మెట్రిక్ టన్నుల బియ్యం, 690 మెట్రిక్ టన్నుల పప్పు, 386.43 మె.టన్నుల చక్కెర సిద్ధంగా వుంచామన్నారు.

వీడియో కాన్ఫరెన్స్‌లో జాయింట్ కలెక్టర్‌లు డా.ఆర్.మహేష్ కుమార్, మయూర్ అశోక్ తదితరులు పాల్గొన్నారు. పూసపాటిరేగ తహశీల్దార్ కార్యాలయం నుంచి జిల్లా ప్రత్యేక అధికారి కాంతిలాల్ దండే, జాయింట్ కలెక్టర్(రెవిన్యూ) డా.జి.సి.కిషోర్ కుమార్ పాల్గొన్నారు.

===========================================================

కంట్రోల్ రూమ్స్ ఏర్పాటు

విజయనగరం, డిసెంబరు 01 ః

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా, ఈ నెల 3వ తేదీ నుంచి జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉండటంతో జిల్లా యంత్రాంగం అప్రమత్తమయ్యింది. కలెక్టర్ శ్రీమతి ఎ.సూర్యకుమారి ఆదేశాలమేరకు అన్ని మండలాల్లో కంట్రోల్ రూములు ఏర్పాటు చేశారు.

మండలాల వారీగా కంట్రోల్ రూముల నెంబర్లు ః-

విజయనగరం ఆర్‌డిఓ ఆఫీస్ ః 8922276888
భోగాపురం ః 8074400947

బొండపల్లి ః 9494340170
చీపురుపల్లి ః 9951520101
దత్తిరాజేరు ః 6303131206
డెంకాడ ః 9490036688
గజపతినగరం ః 9963456373
గంట్యాడ ః 9440178300
గరివిడి ః 9391626256
గుర్ల ః 8639657970
జామి ః 9493072795
కొత్తవలస ః 9063452990
ఎల్.కోట ః 6302060131
మెంటాడ ః 6301377418
మెరకముడిదాం ః 6301740792
నెల్లిమర్ల ః 9381494140
పూసపాటిరేగ ః 9948748334
శృంగవరపుకోట ః 8500045143
వేపాడ ః 9440712421
విజయనగరం ః 9100497329

పార్వతీపురం డివిజన్ ః
సబ్ కలెక్టర్ ఆఫీస్ ః 7286881293
పార్వతీపురం ః 9492895364
బలిజిపేట ః 9110535874
సీతానగరం ః 9912390971
కురుపాం ః 9492995878
కొమరాడ ః 9492506558
8247008956
జిఎల్ పురం ః 8309085355
జియ్యమ్మవలస ః 9346556187
9948614865
గరుగుబిల్లి ః 8142995131
బొబ్బిలి ః 8919598043
బాడంగి ః 8106877661
8309239166
తెర్లాం ః 9182881540
రామభద్రాపురం ః 9989369511
సాలూరు ః 9392687005
పాచిపెంట ః 9494972582
మక్కువ ః 8374752591

త్రాగునీరు, శానిటేషన్‌కు సంబంధించి
పంచాయితీశాఖ కంట్రోల్‌రూము నెంబర్లు ః-
విజయనగరం డివిజన్ ః 8639313400
పార్వతీపురం డివిజన్ ః 9618967524

.................................................................................................................................................

03.12.2021,
అమరావతి.

ఉత్తరాంధ్రలో జవాద్ తుపాన్ పరిస్థితులపై శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, ఉభయ గోదావరి జిల్లాల కలెక్టర్లు, అధికారులతో సీఎం శ్రీ వైయస్ జగన్ వీడియో కాన్ఫరెన్స్. సమీక్ష:
హోం మంత్రి మేకతోటి సుచరిత కూడా హాజరు:

సమీక్ష సందర్భంగా సీఎం శ్రీ వైయస్ జగన్ ఏమన్నారంటే..:

ఎక్కడా ప్రాణనష్టం ఉండకూడదు. ఒక్క మరణం కూడా సంభవించొద్దు. ఆ మేరకు అధికారులు పూర్తి అప్రమత్తంగా వ్యవహరించాలి.

సహాయ కార్యక్రమాలు, పనుల కోసం తుపాన్ ప్రభావిత జిల్లాలకు రూ.10 కోట్ల చొప్పున నిధులు అందుబాటులో ఉంచండి.

సహాయ చర్యల్లో ఏ లోపం ఉండకూడదు. జిల్లాలకు వెళ్లిన ప్రత్యేక అధికారులు మరింత అప్రమత్తంగా ఉండాలి.

సహాయ శిబిరాల్లో ఆహార నాణ్యత చాలా ముఖ్యం. అలాగే మంచినీరు, టాయిలెట్లు.. ప్రతి ఒక్కటీ నీట్‌గా ఉండాలి. ఎక్కడా ఏ లోపం లేకుండా చూడాలి.

అన్ని జిల్లాలలో అవసరమైన ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలు ఉండాలి. ఆ మేరకు మరోసారి అన్ని చోట్ల పరిస్థితులు సమీక్షించండి.

ఇంకా అదనపు బృందాలను కూడా అందుబాటులో ఉంచాలి.

ఎక్కడెక్కడ ముంపునకు గురయ్యే ప్రాంతాలు ఉంటాయని భావిస్తే, అక్కడి ప్రజలను ముందుగా గట్టిగా అప్రమత్తం చేయాలి. వారిని తరలించాలి.

చెరువులు, కాల్వలు, రిజర్వాయర్ల కట్టలు ఎలా ఉన్నాయన్నది చూడండి.

ఎక్కడైనా వాటికి గండ్లు పడ్డాయని తెలిసినా లేదా బలహీనంగా ఉన్నాయని గుర్తించినా వెంటనే జల వనరుల శాఖ అధికారులతో మాట్లాడండి. వెంటనే అత్యవసర మరమ్మతులు చేపట్టండి.

ఇప్పటికిప్పుడు ఉభయ గోదావరి జిల్లాలకు తుపాన్ ముప్పు లేనప్పటికీ, అక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది కాబట్టి అప్రమత్తంగా ఉండండి.

ఏ పరిస్థితి అయినా ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండండి.

పూర్తిస్థాయిలో అప్రమత్తం: సీఎస్ డాక్టర్ సమీర్‌శర్మ.

ఉత్తరాంధ్రతో పాటు, ఉభయ గోదావరి జిల్లాలలో ఏ పరిస్థితి అయినా ఎదుర్కోవడానికి పూర్తి అప్రమత్తంగా ఉన్నామని ఢిల్లీ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షలో పాల్గొన్న ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ సమీర్‌శర్మ వెల్లడించారు.

ఇప్పటికే 11 ఎన్డీఆర్ఎఫ్ బృందాలు, 6 కోస్ట్‌గార్డ్ టీమ్‌లు, 10 మెరైన్ పోలీస్ బృందాలు, 5 ఎస్డీఆర్ఎఫ్ బృందాలు, 18 ఫైర్ సర్వీస్ టీమ్‌లను ఉత్తరాంధ్ర జిల్లాలలో మొహరించామని ఆయన తెలిపారు. ఇంకా 115 జేసీబీలతో పాటు, మరో 115 టిప్పర్లు కూడా అందుబాటులో ఉంచామని చెప్పారు. 232 నీళ్ల ట్యాంకర్లు, 295 డీజిల్ జనరేటర్లు, 46,322 మెట్రిక్ టన్నుల బియ్యం, 1,018 మెట్రిక్ టన్నుల పప్పులు, 41,032 లీటర్ల వంటనూనె, 391 టన్నుల పంచదారను ఆయా జిల్లాలకు పంపించామని అన్నారు.
వీటితో పాటు వైద్య బృందాలు, అవసరమైన ఔషధాలను పంపించడంతో పాటు, లోతట్టు ప్రాంతాలకు చెందిన 54 వేల కుటుంబాలను సహాయ శిబిరాలకు తరలించే విధంగా తగిన ఏర్పాట్లు చేసినట్లు సీఎస్ డాక్టర్ సమీర్‌శర్మ వివరించారు.

కాగా, ఈనెల 5వ తేదీ మధ్యాహ్నం పూరీ వద్ద తీరం దాటే అవకాశం ఉందని, దీని ప్రభావం వల్ల రాష్ట్రంలోని తీర ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు.

ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ సమీర్‌శర్మ ఢిల్లీ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఈ సమీక్షలో పాల్గొనగా, క్యాంప్ కార్యాలయం నుంచి వ్యవసాయ శాఖ ప్రత్యేక ప్ర«ధాన కార్యదర్శి పూనం మాలకొండయ్య, రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి వి.ఉషారాణి, ఆర్ అండ్ బీ ముఖ్య కార్యదర్శి ఎంటీ కృష్ణబాబు, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి కమిషనర్ కోన శశిధర్, పౌర సరఫరాల కమిషనర్ ఎం.గిరిజాశంకర్, వైద్య ఆరోగ్య శాఖ ముఖ్య కార్యదర్శి అనిల్‌కుమార్ సింఘాల్, విపత్తు నిర్వహణ శాఖ కార్యదర్శి కె.కన్నబాబు, ఇంధన శాఖ కార్యదర్శి ఎన్.శ్రీకాంత్, ఆర్థిక శాఖ కార్యదర్శి ఎన్.గుల్జార్, గృహ నిర్మాణ సంస్థ ఎండీ భరత్ నారాయణ్ గుప్తా, అదనపు డీజీ ఎ.రవిశంకర్ అయ్యన్నార్‌తో పాటు, పలువురు అధికారులు పాల్గొన్నారు.